ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 13.10.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉత్పత్తి ఆధారిత ఆర్థిక వ్యవస్థ ద్వారానే మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారగలదని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.

2. మన దేశ మౌలిక సదుపాయాల ప్రణాళికను ప్రధానమంత్రి గతి శక్తి - జాతీయ బృహత్తర ప్రణాళిక పూర్తిగా మార్చివేసిందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ అన్నారు.

3. బీహార్‌లో రెండో దశ అసెంబ్లీ ఎన్నికలకు భారత ఎన్నికల సంఘం ఈరోజు నోటిఫికేషన్ జారీ చేసింది.

4. తమిళనాడులోని కరూర్ తొక్కిసలాటపై సుప్రీంకోర్టు సిబిఐ దర్యాప్తుకు ఆదేశించింది.

**PRADHAN-VIKSHIT BHARAT BUILDATHON**

ఉత్పత్తి ఆధారిత ఆర్థిక వ్యవస్థ ద్వారానే మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారగలదని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. ఈరోజు 2025 వికసిత్ భారత్ బిల్డథాన్‌ను ప్రారంభిస్తూ మంత్రి... 21వ శతాబ్దం జ్ఞాన ఆధారిత ప్రపంచం, ఆర్థిక వ్యవస్థను దేశం నడిపించబోతోందని ప్రధాన్ అన్నారు. బిల్డథాన్‌లో పాల్గొంటున్న విద్యార్థులందరినీ ఆయన అభినందించారు. 3 లక్షలకు పైగా పాఠశాలలు , 25 లక్షలకు పైగా విద్యార్థులు , ఉపాధ్యాయులు ఈ బిల్డథాన్‌లో దృశ్యమాధ్యమం ద్వారా పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా

నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం, 6 నుంచి 12 తరగతుల విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను, సృజనాత్మకత, నైపుణ్యాలను ప్రదర్శించేందుకు ఆహ్వానిస్తోంది.

**బైట్ ... ధర్మేంద్ర ప్రధాన్**

**NSD**

**AMIT SHAH - JAIPUR**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు రాజస్థాన్ జైపూర్ లో పర్యటిస్తారు. తన పర్యటనలో భాగంగా, కొత్త క్రిమినల్ చట్టాలైన భారతీయ న్యాయ సంహిత , భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినీయం చట్టాలు అమలై యేడాది పూర్తయిన సందర్భంగా నిర్వహించే రాష్ట్ర స్థాయి ప్రదర్శనను ప్రారంభిస్తారు. ఈరోజు నుంచి ఈ నెల 18 వరకు జరిగే ఈ ప్రదర్శనలో కొత్త చట్టాల నిబంధనలు , వాటి అమలులో రాజస్థాన్లో సాధించిన పురోగతిని ప్రదర్శిస్తారు. అనంతరం అమిత్ షా ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా , రైజింగ్ రాజస్థాన్ ప్రపంచ పెట్టుబడి సదస్సు 2024 కింద అందుకున్న 4 లక్షల కోట్ల రూపాయల విలువైన అవగాహన ఒప్పందాల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం, 9 వేల 3 వందల కోట్ల రూపాయలకు పైగా విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు అమిత్ షా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.

NSD

**GOYAL - PM GATI SHAKTI**

ప్రభుత్వ విధానం ద్వారా మన దేశ మౌలిక సదుపాయాల ప్రణాళికను ప్రధానమంత్రి గతి శక్తి - జాతీయ బృహత్తర ప్రణాళిక పూర్తిగా మార్చివేసిందని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ అన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం ప్రధానమంత్రి నరేంద్రమో ది ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని మౌలిక సదుపాయాల రంగంలో గేమ్-ఛేంజర్ అని గోయల్ ఈరోజు ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. మంత్రిత్వ శాఖలు, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, రంగాలను ఒకే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై సమగ్రపరిచి ప్రభుత్వం ఈ ప్రాజెక్టు అమలుకు వేగం, సినర్జీ, స్థిరత్వాన్ని తీసుకువచ్చిందని ఆయన అన్నారు.

**NSD**

**DAY CANADA FM**

మన దేశంలో రెండు రోజుల అధికారిక పర్యటన కై కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్ నిన్న న్యూఢిల్లీ చేరుకున్నారు. తన పర్యటనలో భాగంగా అనితా ఆనంద్ ఈరోజు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ , వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్‌తో సమావేశమై చర్చలు జరుపుతారు. ఈ పర్యటన భారత్- కెనడా దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, ఆర్థిక సహకారాన్ని మరింత పటిష్టం చేసేందుకు తోడ్పడుతుందని మన విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. అంతకుముందు, ఈ ఏడాది జూన్‌లో కెనడాలో జరిగిన G7 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ , కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీల మధ్య ద్వైపాక్షిక సమావేశం జరిగిన సంగతి తెలిసిందే.

**NSD**

**DAY BIHAR – NOTIFICATION**

బీహార్‌లో రెండో దశ అసెంబ్లీ ఎన్నికలకు భారత ఎన్నికల సంఘం ఈరోజు నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలోని 20 జిల్లాల్లోని 122 అసెంబ్లీ నియోజకవర్గాలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. నామినేషన్లు దాఖలు చేసేందుకు ఈనెల 20 చివరి తేదీ. కాగా , నామినేషన్ పత్రాల పరిశీలన ఈనెల 21న జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ 23న ముగుస్తుంది. రెండో దశ పోలింగ్ వచ్చే నెల 11న జరుగుతుంది. కాగా, మొత్తం 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో రెండు దశల ఓట్ల లెక్కింపు వచ్చే నెల 14న జరుగుతుంది.

**NSD**

**SC-KARUR**

తమిళనాడులోని కరూర్ తొక్కిసలాటపై సుప్రీంకోర్టు సిబిఐ దర్యాప్తుకు ఆదేశించింది. గత నెల 27న జరిగిన తమిళగ వెట్రి కజగం , TVK రాజకీయ ర్యాలీలో 41 మంది మరణించారు. ఈ సంఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందం దర్యాప్తు జరపాలన్న మద్రాస్ హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ తమిళ నటుడు విజయ్ నేతృత్వంలోని పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ దర్యాప్తును పర్యవేక్షించా లని మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల కమిటీని జస్టిస్ జెకె మహేశ్వరి , ఎన్వి అంజరియాలతో

కూడిన అత్యున్నత ధర్మాసనం ఆదేశించింది. తమిళనాడు స్థానికేతర ఇద్దరు ఇండియన్ పోలీస్ సర్వీస్ అధికారులు కూడా ఈ ప్యానెల్‌లో భాగంగా ఉంటారని కోర్టు ఆదేశించింది.

NSD

**DAY LALU-EARLY**

IRCTC హోటళ్ల అవినీతి కేసులో మాజీ రైల్వే శాఖ మంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ , బీహార్ మాజీ ముఖ్యమంత్రి రబ్రీ దేవి , RJD నాయకుడు తేజస్వి యాదవ్ , ఇతరులపై ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు అభియోగాలు మోపింది. ఈ కేసు రాంచీ, పూరీలోని రెండు IRCTC హోటళ్ల టెండర్ ల లో అవినీతి జరిగిందనే ఆరోపణల పై నమోదైంది. RJD అధినేత, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ , ఆయన సతీమణి, బీహార్ మాజీ ముఖ్యమంత్రి రబ్రీ దేవి కోర్టు ముందు హాజరయ్యారు.

NSD

**INDIA-AUSTRALIA EXERCISE**

ఆస్ట్రేలియాలో, ఈరోజు నుండి భారత్, ఆస్ట్రేలియా సైన్యాల మధ్య 4వ విడత AUSTRAHIND 2025 సైనిక విన్యాసాలు ప్రారంభం అయ్యాయి. భారత సైన్యం నుండి దాదాపు 120 మంది సైనికులు పాల్గొంటున్న ఈ విన్యాసాలలో రక్షణ సహకారం , సహకార స్ఫూర్తి , పరస్పర విశ్వాసం బలోపేతం అవుతుందని కాన్‌బెర్రాలోని భారత హైకమిషన్ పేర్కొంది. ఈ విన్యాసాలు బాహ్య ప్రదేశంలో, పాక్షిక ఎడారి ప్రాంతంలో జరుగుతాయి. కాగా, రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని బలోపేతం చేయడానికి కొత్త మార్గాలను అన్వేషించడానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గత వారం ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీస్ , రక్షణ మంత్రి రిచర్డ్ మార్లెస్‌తో ఉత్పాదక ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహించారు.

NSD

## ISRAEL HOSTAGES-Early

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో కాల్పుల విరమణ ప్రణాళికలో భాగంగా హమాస్ ఈరోజు రెడ్ క్రాస్ కు మొదటిసారిగా ఏడుగురు ఇజ్రాయెల్ బందీలను అప్పగించింది. ఇజ్రాయెల్ వద్ద ఉన్న

1,900 మందికి పైగా పాలస్తీనియన్ ఖైదీలకు బదులుగా 20 మంది బతికి ఉన్న ఇజ్రాయెల్ బందీలను ఇచ్చిపుచ్చుకుంటామని హమాస్ తెలిపింది. ఇజ్రాయెల్ సజీవ బందీలను రెడ్ క్రాస్ సంస్థ ఇజ్రాయెల్ సైన్యానికి అప్పగిస్తుంది.

NSD

**DAY-DURGAPUR**

పశ్చిమ బెంగాల్ దుర్గాపూర్‌లో వైద్య విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచారం కేసులో సద్దాం అనే మరో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిని ఈరోజు కోర్టులో హాజరుపరుస్తారు. అంతకుముందు , ఈ కేసులో అరెస్ట్ చేసిన ముగ్గురు నిందితులకు దుర్గాపూర్ కోర్టు నిన్న 10 రోజుల పాటు పోలీసు కస్టడీ విధించింది. కాగా, దుర్గాపూర్ లోని ఒక ప్రైవేట్ వైద్య కళాశాలలో చదువుతున్న విద్యార్థినిపై ఈనెల 10వ తేదీన సామూహిక అత్యాచారం జరిగినట్లు ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే.

**NSD**

**IMD WEATHER**

ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం, కేరళ, మాహే, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకాల్ లలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణ , ఒడిశా, లక్షద్వీప్ లలో ఈరోజు ఉరుములు , మెరుపులు ఈదురుగాలులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని పేర్కొంది. ఢిల్లీలో ఈరోజు గరిష్ట ఉష్ణోగ్రత 32 డిగ్రీల సెల్సియస్ , కనిష్ట ఉష్ణోగ్రత 19 డిగ్రీల సెల్సియస్‌గా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**US SHOOTING**

దక్షిణ అమెరికా రాష్ట్రమైన సౌత్ కరోలినాలో , సెయింట్ హెలెనా ద్వీపంలోని రద్దీగా ఉండే బార్‌లో జరిగిన సామూహిక కాల్పుల్లో నలుగురు మరణించగా , కనీసం 20 మంది గాయపడ్డారు. ఈనెల ప్రారంభంలో , సౌత్ కరోలినా స్టేట్ యూనివర్సిటీలో జరిగిన రెండు కాల్పుల్లో ఒకరు మరణించగా, మరొకరు గాయపడ్డారు.

NSD

**MN DP-I 13-10-2025**

**PRADHAN-VIKSHIT BHARAT BUILDATHON**

Union Education Minister Dharmendra Pradhan today said that India can become a developed nation only through the path of a production-driven economy. Inaugurating Vikshit Bharat Buildathon 2025, Mr. Pradhan said that the 21st century is a knowledge-based century, and the country is going to lead this knowledge-driven world and economy. The minister highlighted that to become a developed nation, India needs a clear vision, advanced technology, and IT-driven solutions and expressed confidence that students will create these in the years to come. He congratulated all the students who are participating in the buildathon and said that these students will bring global solutions to pressing challenges. Over 3 lakh schools and more than 25 lakh students and teachers virtually took part in the buildathon.

Organized by the Ministry of Education, in collaboration with Atal Innovation Mission and NITI Aayog, the nationwide initiative invites schools and teachers to empower students from classes 6 to 12 to showcase their creativity and problem-solving skills. The event focuses on strengthening the culture of innovation at the school level by encouraging students to ideate or build prototypes on four themes - Atmanirbhar Bharat, Swadeshi, Vocal for Local, and Samriddh Bharat.

**PRIYA/SAMARTH/1058HRS**

**MN DP-I 13.10.2025**

**GOYAL - PM GATI SHAKTI**

Commerce and Industry Minister Piyush Goyal today said that PM Gati Shakti - National Master Plan, has transformed India's infrastructure planning through a whole-of-government approach. In a social media post, Mr Goyal termed the initiative, launched by Prime Minister Narendra Modi four years ago, as a game-changer in infrastructure sector. He said, the initiative has brought speed, synergy and sustainability to project execution by integrating Ministries, States, Union Territories and sectors on one digital platform. The Minister said that driving seamless connectivity and logistics efficiency, PM GatiShakti stands as a cornerstone in the country's journey towards a Viksit Bharat.

<><>DIPENDRA/1046

**SHUKLA MP-1 13.10.2025**

**AMIT SHAH - JAIPUR**

Union Home Minister Amit Shah will arrive in Jaipur today on a day-long visit to Rajasthan. During his visit, he will inaugurate the state-level exhibition being organized to mark the completion of one year of implementation of the new criminal laws - the Bharatiya Nyaya Sanhita, Bharatiya Nagarik Suraksha Sanhita, and Bharatiya Sakshya Adhiniyam. The six-day exhibition, being held from 13th to 18th October in Jaipur, will highlight the major provisions of the new laws and showcase the progress made in their implementation across Rajasthan.

After inaugurating the exhibition, Mr. Shah will address a public gathering. On this occasion, he will also participate in the ground-breaking ceremony of MoUs worth four lakh crore rupees received under the Rising Rajasthan Global Investment Summit 2024. In addition, he will inaugurate and lay foundation stones for various development projects worth over 9,300 crore rupees. The Home Minister will also initiate the transfer of 260 crore rupees for uniforms to students and 364 crore rupees as milk subsidy to dairy producers. The programme will also mark the launch of registrations under the 150 units free electricity scheme, along with the flagging off of FSL vehicles and scooters and motorcycles for women safety patrolling.

CB/**JITENDRA DWIVEDI/JAIPUR/MAIL/0450**

**MN DPI 13/10/2025**

**DAY LALU-EARLY**

The Delhi Rouse Avenue court has framed charges against former Railway Minister Lalu Prasad Yadav, former Bihar CM Rabri Devi, RJD leader Tejashwi Yadav and others in the IRCTC hotels corruption case.The case pertains to alleged corruption in the tender of two IRCTC hotels in Ranchi and Puri. RJD chief and former Bihar CM Lalu Prasad Yadav, and his wife and former Bihar CM Rabri Devi appeared before the Court.

CB/TV/1051hrs

**MN DPI 13/10/2025**

**SC-KARUR**

Supreme Court has ordered a CBI inquiry into Karur stampede in Tamil Nadu. At least 41 people died during a political rally of Tamilaga Vettri Kazhagam, TVK on the 27th of the last month. The party, led by Tamil actor Vijay, had moved the top court challenging the Madras High Court direction for Special Investigation Team probe into the incident. The Apezx court bench of Justices JK Maheshwari and NV Anjaria ordered a three-member committee headed by former top court judge Justice Ajay Rastogi to supervise the investigation. The court also ordered that two officers of the Indian Police service, who may be of Tamil Nadu cadre but not natives of the State, will also be part of the panel. The officers, not below the rank of Inspector General of Police (IGP), will be chosen by Justice Rastogi.

TV/1115hrs

**MN DP-II 12.10.2025**
**INDIA-AUSTRALIA EXERCISE**
In Australia, around 120 troops from the Indian Army have arrived to participate in the 4th edition of Exercise AUSTRAHIND 2025 with Australian Army from today. Indian High Commission in Canberra stated the exercise will strengthen defence cooperation and reinforce the spirit of collaboration and mutual trust,The exercise will focus on joint company-level operations in open and semi-desert terrain. The troops will undertake missions like joint planning, tactical drills, and special arms skills. Defence Minister Rajnath Singh held productive bilateral meetings last week with Australian Prime Minister Anthony Albanese and Defence Minister Richard Marles to explore new avenues for strengthening defence cooperation between the two nations. Both countries are focusing on enhancing regional security and promoting a rules-based international order in the Indo-Pacific.

**<><>KAUMUDEE/NET/1025 HRS**

**MN DP-II 13.10.2025**

**ISRAEL HOSTAGES-Early**

Hamas has released seven hostages to Red Cross today. This is the first handover as part of a ceasefire plan in the Israel-Hamas war. Hamas has said 20 living hostages will be exchanged for more than 1,900 Palestinian prisoners held by Israel. The living hostages will be handed by the Red Cross to the Israeli military.

**<<>>KAUMUDEE/NET/1120**

**MN DP-II 13.10.2025**

**US SHOOTING**

In the southern US state of South Carolina, a mass shooting at a crowded bar on St Helena Island has left four persons dead and at least 20 injured. Earlier this month, two shootings at South Carolina State University left one person dead and another injured.

**<<>>KAUMUDEE/NET/1137hrs**